జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

TELTEL02057

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక

గురు వారం 31.03.22 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : పృధ్విరాజు. జి | సంపుటి - 01, సంచిక-38 | పేజీలు - 4 | వెల రూ. 5

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak






## వీడిన బాలిక హత్య చిక్కుముడి

**ప్రేమికుడు మహేందర్ పనేనని గుర్తింపు ● అత్యాచారం చేసి హత్యచేసినట్లు వెల్లడి**



**వికారాబాద్, మార్చి 30 (అక్షర వెలుగు):** జిల్లాలో బాలికపై అత్యాచారం హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కోటి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈనెల 28న అంగడి చిట్టెంపల్లిలో మైనర్ బాలికపై అత్యాచారం హత్య చేసినట్టు పోలీసులకు ఫిర్యాదు అందిందన్నారు. దీని కోసం పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 48 గంటల్లో నిందితుడిని గుర్తించామన్నారు. మహేందర్ అనే వ్యక్తి నేరానికి పాల్పడ్డాడని, హత్య చేసినట్టు అతను ఒప్పుకున్నాడన్నారు. ఇద్దరి మధ్య ఏడాది కాలంగా ప్రేమ వ్యవహారం నడుస్తోందని, ఈ ప్రేమ వ్యవహారం బాలిక హత్యకు రెండు రోజుల ముందు మృతురాలి చెల్లెలుకు తెలిసిందని, ఈ విషయం ఆమె ఇంట్లో చెప్పడంతో తల్లి మందలించిందన్నారు. ఇక బయట కలుసుకోవడం కుదరదని భావించి హత్యకు ముందు రోజు ఫోన్ చేసి ఇద్దరం బయట కలుద్దాం అని మాట్లాడుకున్నారని, అనుకున్న విధంగా బాలిక తెల్లవారుజాము మూడు, నాలుగు గంటల ప్రాంతంలో బయటకు వచ్చిందన్నారు. తనతో ఫిజికల్‌గా కలవాలని మహేందర్ ఆమెను బలవంత పెట్టగా.. బాలిక గట్టిగా ప్రతిఘటించిందని, దీంతో ఇద్దరి మధ్య పెనుగులాట జరిగిందని, ఈ నేపథ్యంలో బాలికను మహేందర్ తోయడంతో ఆమె తల పక్కనే ఉన్న చెట్టుకు బలంగా తాకిందని, దీంతో బాలిక స్పృహ కోల్పోయిందన్నారు. అది గమనించకుండా మహేందర్ ఆమెపై హత్యాచారం చేశాడని, అనంతరం బాలికను అక్కడే వదిలేసి వెళ్ళిపోయాడని తెలిపారు. నిందితుడు తన నేరాన్ని ఒప్పుకున్నాడని, అతడిని కోర్టులో హాజరు పరుస్తామన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ద్వారా త్వరితగతిన మహేందర్‌కు శిక్ష పడేలా చూస్తామని ఎస్పీ కోటి రెడ్డి తెలిపారు.

## ప్రజలకు అందుబాటులో అన్నిరకాల వైద్య సేవలు



**మరింత విస్తృతంగా 108 అంబులెన్స్ సేవలు**

**సకాలంలో అంబులెన్స్ సేవలు అందేలా కృషి**

**అంబులెన్స్ సర్వీసులను ప్రారంభించిన మంత్రులు**

**హైదరాబాద్, మార్చి 30 (అక్షర వెలుగు):** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్నారని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ ఏర్పాటు తర్వాత అత్యవసర సమయంలో ఆస్పత్రులకు చేర్చే 108 అంబులెన్స్ సేవలను మరింత విస్తృతం చేసుకున్నామని చెప్పారు. వాటి సంఖ్యను 430కి పెంచుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. వెంగళ్రావ్ నగర్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో రాష్ట్ర మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ కలిసి అంబులెన్స్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఈ రోజు రెండు అంబులెన్స్‌లు ప్రారంభించుకున్నాం. ఇందుకు సహకరించిన ఇండస్ ఇండ్ బ్యాంక్ వారికి కృతజ్ఞతలు. మరో 8 ఇవ్వడానికి ముందుకు వచ్చారు. సీఎస్ఆర్ కింద వీటిని సమకూర్చడం సంతోషకరమని హరీశ్‌రావు పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సగటున 15-20 నిమిషాల్లో అంబులెన్స్ సేవలందుతున్నాయి. ఈ సమయాన్ని మరింత తగ్గించేందుకు లక్ష్యం ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. తక్షణ వైద్యాన్ని అందించేలా ఈ అంబులెన్సుల్లో బేసిక్ లైఫ్ సపోర్టు వ్యవస్థ ఉందన్నారు. అత్యవసర వైద్యం అందించి ఆసుపత్రికి చేరే లోగా ప్రాణాలు(మిగతా 2వ పేజీలో)

## గిరిజన రిజర్వేషన్లపై రాజకీయాలు

**వారిని మభ్యపెటడుతున్న బిజెపి నేతలు**

**పదిశాతం రిజర్వేషన్లపై హామీ ఇవ్వండి**

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి సత్యవతి సూచన**



**హైదరాబాద్, మార్చి 30 (అక్షర వెలుగు):** గిరిజన రిజర్వేషన్ల పెంపులో బీజేపీ మరోసారి గిరిజనులను మభ్యపెట్టేవిధంగా అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతోందని గిరిజన సంక్షేమ(మిగతా 2వ పేజీలో)

### కొత్త జిల్లాలకు
## సిద్ధం అవుతున్న భవనాలు

**కలెక్టరేట్, ఎస్పీల భవనాలకు తుదిరూపు**

**కోనసీమ, రాజమండ్రిలో పూర్తి కావచ్చిన పనులు**

**రాజమండ్రి, మార్చి 30 (అక్షర వెలుగు):** కోనసీమ జిల్లాతో పాటు రాజమండ్రికలెక్టరేట్ భవనాల కోసం జిల్లా కార్యాలయాల పనులను వేగవంతం చేసారు. ఇరు జిల్లాల్లో అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కోనసీమ కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాల భవన సముదాయాల నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్, ఎస్పీలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. దీంతో పనులు ఊపందుకున్నాయి. కలెక్టరేట్ భవన సముదాయ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు భారీసంఖ్యలో కూలీలను రంగంలోకి దింపి పనులు చేపట్టారు. జిల్లా కలెక్టర్ హరికిరణ్, ఆర్డీవో ఎన్ఎస్‌వీబీ వసంతరాయుడులతో కలసి నల్లవంతెన వద్దగల డీఆర్‌డీఏ భవన సముదాయంలో నిర్మిస్తున్న కలెక్టరేట్ భవన పనులను పరిశీలిం చారు. పనులను ఉగాది నాటికి పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. కలెక్టర్ చాంబర్, వీడియో కాన్ఫరెన్సు చాంబర్‌లు సిద్ధం(మిగతా 2వ పేజీలో)

## బంగారంతో పోటీపడుతున్న మిర్చి

**రికార్డు స్థాయిలో 52 వేల పలికిన ధర**

**ఆనందంలో ఉన్న మిర్చి రైతులు**



**వరంగల్, మార్చి 30 (అక్షర వెలుగు):** మిర్చి ధర పసిడితో పోటీపడుతున్నది. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో దేశీ రకం మిర్చి రికార్డు స్థాయిలో ధర పలుకుతున్నది. దేశీయ మిర్చికి క్వింటాల్‌కు ధర రూ. 52 వేలు పలుకుతున్నది. కొద్ది రోజుల క్రితం ఈ మార్కెట్లో దేశీ రకం మిర్చి క్వింటాల్ ధర రూ. 48 వేలు పలికింది. ఇప్పుడు ఆ రికార్డును బ్రేక్ చేసింది. ములుగు మండలం ఎస్ నగర్ గ్రామానికి చెందిన రైతు బల్గూరి రాజేశ్వరరావు 7 బస్తాల మిర్చిని ఎనుమాముల మార్కెట్‌కు తీసుకొచ్చారు. దీనికి మార్కెట్‌లోని లాల్ ట్రేడింగ్ కంపెనీ ఖరీదుదారులు ధర రూ. 52 వేలు నిర్ణయించారు. ఇప్పటివరకు ఇదే ఆల్ టైమ్ రికార్డు అని మార్కెట్ వర్గాలు తెలిపాయి. కాగా, మిర్చికి భారీ ధర పలుకుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌లో మిర్చికి మంచి ధర పలకడంతో ఇదే సమయంలో విక్రయించేందుకు ఉత్సాహం(మిగతా 2వ పేజీలో)

### యాదాద్రి దర్శన్ పేరుతో
## ఆర్టీసీ బస్ సర్వీసులు

**ఉప్పల్ బస్ స్టాండ్ నుంచి నిరంతరంగా మినీ బస్సులు**

**బస్సులను ప్రారంభించిన సజ్జన్నార్, బాజిరెడ్డిలు**

**ఆర్టీసీలో బలవంతపు విఆర్ఎస్ లేదన్న ఎండి సజ్జన్నార్**



**హైదరాబాద్, మార్చి 30 (అక్షర వెలుగు):** యాదాద్రి ఆలయ పునఃప్రారంభంతో ఆర్టీసీ కూడా అప్రమత్తం అయ్యింది. భక్తుల సౌకర్యార్థం ఉప్పల్ బస్టాండ్ నుంచి యాదాద్రికి వందకుపైగా మినీ బస్సులు అందుబాటులో ఉన్నాయని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చెప్పారు. ప్రతి జిల్లా కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. జేబీఎస్ నుంచి రూ.100, ఉప్పల్ నుంచి రూ.75గా టికెట్ ధరను నిర్ణయించామని వెల్లడించారు. ప్రతి రోజూ 104 సర్వీసులు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రైవేట్ వాహనాల కంటే ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం సాఫీగా సాగుతుందని చెప్పారు. వినూత్నంగా రూపుదిద్దుకున్న తెలంగాణ తిరుపతి యాదాద్రికి భక్తులు పోటెత్తుతున్నారు. యాదాద్రికి వెళ్ళే భక్తులకు ఆర్టీసీ శుభవార్త (మిగతా 2వ పేజీలో)

## కేజ్రీవాల్ ఇంటిపై బీజేపీ దాడి దారుణం

**ఆప్ తెలంగాణ సెర్చ్ కమిటీ చైర్ పర్సన్ ఇందిరాశోభన్**



**హైదరాబాద్, మార్చి 30 (అక్షర వెలుగు):** ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ఇంటిపై బీజేపీ దాడిని ఆప్ తెలంగాణ సెర్చ్ కమిటీ చైర్ పర్సన్ ఇందిరాశోభన్ తీవ్రంగా ఖండించారు. బుధవారం మధ్యాహ్నం ఢిల్లీలో ఆమె మీడియాతో మాట్లాడారు. సెక్యూరిటీ బ్యారియర్స్, సీసీటీవీలు, కెమెరాలు, ఇంటి ముందు ద్వారాన్ని విరగ్గొట్టడాన్ని ఆమె తీవ్రంగా తప్పు పట్టారు. రాజ్యాంగబద్ధమైన ముఖ్యమంత్రి హోదాలో ఉన్న కేజ్రీవాల్ ఇంటిపై పట్టపగలు దాడి చేసి, హత్యకు కుట్ర చేసిన బీజేపీ ఎంపీ, కార్యకర్తలపై రాజద్రోహం కేసు పెట్టాలని ఇందిరాశోభన్ డిమాండ్ చేశారు. బీజేపీకి చెందిన ఢిల్లీ పోలీసుల సంపూర్ణ సహకారంతో ఈ విధ్వంసం సృష్టించారని ఆమె ఆరోపించారు. లా అండ్ ఆర్డర్ చేతిలో పెట్టుకున్న కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. ఏది చేసినా చెల్లుతుంది అనే భావంతోనే దాడులకు తెగబడుతోందని విమర్శించారు. కశ్మీర్ ఫైల్స్ సినిమాపై ముఖ్యమంత్రి కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యల్లో తప్పేముందన్నారు. కశ్మీరు పండిట్లకు పునరావాసం కల్పించాలని డిమాండ్ చేసినందుకు దాడి చేశారా? అని ఆమె ప్రశ్నించారు. ఈ సినిమాకు పన్నులను మినహాయించాలని బీజేపీ డిమాండ్ చేయడం ఏమిటీ అన్నారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన బీజేపీ గూడాలు అబద్ధాలు ప్రచారం చేసి, ఎంసీడీ ఎన్నికలను వాయిదా వేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల మధ్య నిత్యం మత విద్వేషాలు రెచ్చగొడుతూ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న బీజేపీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఇందిరాశోభన్ హెచ్చరించారు.

## ఆలయాల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ కృషి

**ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నారు: మంత్రి**



**కొడంగల్, మార్చి 30 (అక్షర వెలుగు)::** రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ నిధులను కేటాయిస్తున్నారని దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి క్షేత్రంలో రూ. 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న కల్యాణ మండపానికి మంత్రి భూమిపూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆదేశాలతో ఆలయాల(మిగతా 2వ పేజీలో)

## సీసీ కెమెరాల పనితీరు బేష్




- సత్ఫలితాలు ఇస్తున్న సీసీకెమెరాల ఏర్పాటు
- సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సాహం
- చిన్నపట్టణాల్లోనూ ముందుకు వస్తున్న దాతలు

**హైదరాబాద్, మార్చి 30 (అక్షర వెలుగు):** శాంతి భద్రతల పరిరక్షణలో సీసీకెమెరాల పాత్ర కీలకంగా మారింది. దీంతో పోలీసులు వీటిని ఏర్పాటు చేసేందుకు ఎక్కడిక్కడ ప్రోత్సహిస్తున్నారు. సిసి కెమెరాల ఏర్పాటుకు సంఘాలను పిలిచి మాట్లాడుతున్నారు. ఓ మోస్తరు పట్టణంలో ఇప్పుడు వీటి ఏర్పాటు సాగుతోంది. 33 జిల్లాల కేంద్రాలతో పాటు చోటమోటా పట్టణాల్లో కూడా వీటి ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్నారు. స్థానికంగా ఉన్న వ్యాపారులను ఇతరలను పిలిచి మాట్లాడుతున్నారు. ఇటీవల అనేక కేసుల్లో సిసి కెమెరాల ఫుటేజీ బాగా పనికి వస్తోంది. నేరస్తులను గుర్తించి పట్టుకోవడంలో అవి కీలకంగా మారాయి. అందుకే కాలనీలు మొదలు,రోడ్లకు ఇరువైపులా వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహిస్తున్నారు. దాతల నుంచి సహకారం తీసుకుని సిసి కెమెరాల ఏర్పాటును చేయిస్తున్నారు. సిసి కెమెరాలు ఉన్నచోట జరిగే నేరాల్లో త్వరాగా ఫలితాలు వస్తున్నాయని డీజీపీ మహేందర్ రెడ్డి కూడా ప్రకటించారు. ఇకపోతే నగరంలో పది లక్షల సీసీ కెమెరాల ఏర్పాటే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు గతంలోనే డిజిపి తెలిపారు. ప్రజా భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు అనివార్యమన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతోనే గొలుసు చోరీలను నివారించ గలిగినామని మహేందర్ రెడ్డి తెలిపారు. సీసీ కెమెరాలు అలసిపోయేవి కావని, 24గంటలు పనిచేస్తూనే ఉంటాయని, దీని ద్వారా నేరగాళ్ల ఆచూకిని త్వరగా గుర్తించే వీలుంటుందన్నారు. పోలీస్ సిబ్బంది ఉన్న ఎనిమిదిగంటల మాత్రమే నిఘా ఉండగలరని, అంతకుమించి ఉండే పరిస్థితి ఉండదన్నారు. ఒకవేళ నేరగాళ్లను గుర్తించిన కేసుల సమయంలో సాక్ష్యులుగా వీరు ఉండలేరని, అదే సీసీ కెమేరాలైతే నిజనిర్ధారణ వేగంగా అవుతుందన్నారు. కోర్టుల్లో కూడా సీసీ కెమెరాల ద్వారా ఎటువంటి సంశయం లేకుండా శిక్షలు విధించే అవకాశాలు ఉంటాయని డీజీపీ తెలిపారు. అందుకే నగరంలో అన్ని ప్రాంతాల్లో ఈ సీసీ కెమేరాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రధాన ప్రాంతాల్లో ఈ సీసీ కెమేరాలు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రాన్ని నేరరహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు పోలీస్‌శాఖ కృషి చేస్తున్నది. దానికి ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తున్నది. దేశంలోనే తెలంగాణ పోలీసింగ్‌కు మంచి గుర్తింపు కూడా వచ్చింది. దానిని కాపాడుకుంటూ మరింత పేరుపొందేలా, ప్రజల్లో భరోసా కల్పించేలా ముందుకు సాగుతున్నారు. ఇటీవల అనేక కేసుల పరిష్కారంలో సిసి కెమెరాల ఫుటేజీ కీలకంగా మారింది. కేసులను ఛేదించడంలో ఇవి ఎంతగానో తోడ్పడ్డాయి.

## వరుసగా ఎనిమిదో రోజూ పెట్రో బాదుడు

**మరో 90పైసలు పెరిగిన ధరలు**

**ఆందోళన చెందుతున్న వాహనదారులు**




**న్యూఢిల్లీ, మార్చి 30 (అక్షర వెలుగు):** దేశవ్యాప్తంగా పెట్రో బాదుడు కొనసాగుతూనే ఉన్నది. గత మంగళవారం మార్చి 22 నుంచి ఒక్కరోజు మార్చి 24న మినహా ప్రతిరోజూ పెట్రోల్, డీజిల్ ధరలు వరుసగా పెరుగుతూనే ఉన్నాయి. దీంతో వాహనాలను బయటకు(మిగతా 2వ పేజీలో)

అక్షర వెలుగు
www.aksharavelugu.com తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

### ప్రజా సమస్యలు

## పట్టని పార్లమెంట్ !

పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నా ప్రధాన సమస్యలపై చర్చించేందుకు అధికార బిజెపి ముందుకు రావడం లేదు. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఇంగి తాన్ని ప్రదర్శించడం లేదు. పార్లమెంట్ ఉన్నదే ప్రజల సమస్యలపై చర్చించడానికి అన్న స్పృహ లేకుండా పోతున్నది. పార్లమెంట్ సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్న తీరు ఆందోళనకరం కాక మరోటికాదు. ప్రజలు అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఉక్రెయిన్ యుద్ధంతో అక్కడి నుంచి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వచ్చిన వైద్య విద్యార్థులు తమ భవిష్యత్ ఏంటని బెంగగా ఉన్నారు. పెట్రో ధరల దాడితో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. పార్లమెంటులో తమకు మెజార్టీ ఉందికదా అని అధికారపార్టీ అనేకానేక సమస్యలపై పెద్దగా చర్చకు పూను కోవడం లేదు. ఇంతకన్నా దారుణం ఉండదు. ఉక్రెయిన్ నుంచి తిరిగి వచ్చిన విద్యార్థుల భవిష్యత్‌పై ఆలోచించాలని సిఎం కెసిఆర్ ప్రధాని మోడీకి లేఖ రాశారు. వారి చదువులు కొనసాగించేలా చూడాల న్నారు. తాజాగా ధాన్యం సేకరణపై రాహుల్ ట్వీట్ చేయడం..అది టిఆర్ఎస్‌కు రుచించక పోవడంతో పరస్పర ట్వీట్ల యుద్ధం సాగింది. ఇక్కడ ఎవరికి వారు కొట్టుకోకుండా కలసికట్టుగా పోట్లాడాలన్న స్పృహ ను టిఆర్ఎస్ నేతలు ప్రదర్శించాలే తప్ప ఎదురుదాడితో సమస్యను పక్కదారి పట్టించరాదు. రాహుల్‌ను విమర్శించినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబం ధించి స్పష్టమైన విధానాలు లేవు. మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి... వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానం, ఆహార పంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణు లు ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారు. కందుల కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటివరకు స్పష్టత లేదు. మార్క్‌ఫెడ్ ఇంకా రంగంలోకి దిగలేదు. ఇప్పటికే రైతులు పంటను అమ్మడానికి సిద్దం చేశారు. ఓవైపు కందిపప్పు ధరలు అమాంతంగా పెరుగు తున్నా.. కందులకు మాత్రం ధరలు రావడం లేదు. మార్కెట్‌లో సామాన్యులకు పప్పుల ధరలు అందనం తగా పెరిగాయి. సాగుచట్టాలను బలవంతగా రుద్దిన కేంద్రం ..పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానాలను నేటికీ రూపొందించలేదు. నిజానికి సాగుచట్టాల్లో ఇవన్నీ పొందుపర్చి ఉంటే సమస్యలు వచ్చి వుండేవే కాదు. ఏ రాష్ట్రంలో ఏ పంట పండుతుందో లెక్కలు వేయాలి. ఏపంట పండించాలో కూడా లెక్కలు వేయాలి. దేశానికి ఏ పంటలు అవసరమో ప్రణాళిక సిద్ధం చేయాలి. కానీ అలా జరగగడం లేదు. పార్లమెంటులో ఈ సమస్యలపై సమగ్రంగా చర్చించాలి. చర్చకు ఎజెండా ఖరారుచేయాలి.

ఎడిటర్

## యాదాద్రి దర్శన్ పేరుతో ఆర్టీసీ బస్ సర్వీసులు

(మొదటి పేజీ తరువాయి..) తెలిపింది. యాదాద్రి ఆలయం ప్రారంభమైన నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం యాదాద్రి కొండ పైకి యాదాద్రి దర్శిని పేరుతో బస్సులు ఏర్పాటుచేశారు. ప్రభుత్వానికి పెరిగిన సెస్ చార్జీలతో ఎలాంటి సంబంధం లేదు. ఆర్టీసీ చార్జీల పెంపు కాదు సెస్ చార్జీలు మాత్రమే పెంచాం. టోల్ ప్లాజా డబ్బులు టిఎస్ ఆర్టీసీ చెల్లిస్తుంది. ఏటా 70 నుండి 100 కోట్లు ఆర్టీసీ నష్టపోతోంది. ఆర్టీసీ లాభాల కోసమే చార్జీల పెంపు. ఇంత చేసిన రోజు 6 కోట్ల రూపాయల నష్టపోతున్నాం. త్వరలోనే కొత్త బస్సులు ఏర్పాటు చేస్తాం అన్నారు. వీఆర్ఎస్‌కు రెండు వేల మంది పేర్లు నమోదు చేసుకున్నారని సజ్జనార్ తెలిపారు. వీఆర్ఎస్ కోసం ఉద్యోగులను బలవంతం చేయట్లేదన్నారు. ఉద్యోగుల వీఆర్ఎస్ సంఖ్యనుబట్టి ప్యాకేజీ సిద్ధం చేస్తామన్నారు. వీఆర్ఎస్ తేలినతర్వాత ఆర్టీసీ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తామని వెల్లడించారు. ఆర్టీసీలో రెండువేలమంది ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. అందుకే వారు వీఆర్ఎస్ కావాలను కుంటున్నారు. ఇంకా ఎంత మంది వస్తారో చూసి ఆ దిశగా ప్రయత్నాలు చేస్తాం అని ఎండీ సజ్జనార్ వివరించారు.



## కొత్త జిల్లాలకు సిద్ధం అవుతున్న భవనాలు

(మొదటి పేజీ తరువాయి..) చేయాలని ఆదేశించారు. ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు, అడి షనల్ ఎస్పీ సత్యనారాయణ నల్లవంతెన వద్దనున్న మాంటిస్సోరి స్కూల్ భవనంలో ఏర్పాటు కానున్న ఎస్పీ కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అక్కడ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఉగాది నాటికి ఎస్పీ చాంబర్‌ను సిద్ధం చేయాల్సిందిగా ఆదేశించారు. రాజమహేంద్రవరం కేంద్రంగా ఏర్పడు తున్న కొత్త జిల్లాకు కలెక్టరేట్ సిద్ధమవుతోంది. బొమ్మూరు-వేమగిరి హైవేలో హార్లిక్స్ ఫ్యాక్టరీకి ఎదురుగా ఉన్న నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్ లో కలెక్టరేట్ ఏర్పాటు చేస్తున్నారు. 48 గదులు, హాళ్లు ఉన్న ఈ భవనం రెండు అంతస్తులతో ఉంది. పై అంతస్తులో మెట్ల పక్కనే కలెక్టర్ చాంబర్ ముస్తాబవుతోంది. నేక్ పై అంతస్తులోని 35 నెంబరు గదిలో కలెక్టర్ చాంబర్, 34 నెంబరు గదిలో కలెక్టర్ ఆఫీసుకు అటాచ్డ్ రూమ్‌లు, 36వ నెంబరు గదిలో ఏసీ మీటింగ్ హాలు, 50, 53 నెంబర్ల గదుల్లో జాయింట్ కలెక్టర్ల చాంబర్లు, 46వ నెంబరు గదిలో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) కార్యాలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఇప్పటికే ఆయా శాఖలకు కేటాయించినట్టు స్టిక్కర్లు అతికించారు. పై అంతస్తులో కలెక్టర్, జేసీలు, డీఆర్వో చాంబర్లలో మాత్రమే పనులు జరుగుతున్నాయి. నేక్‌ను తెలుగు విశ్వవిద్యాలయానికి తరలించనున్నారు. నేక్ గుమ్మం ముందు జెండా దిమ్మ సిద్ధం చేస్తున్నారు. ఇక్కడ వివిధ శాఖలకు చాంబర్లు కేటాయించడం, వాటికి స్టిక్కర్లు కూడా జరిగిపోయింది.

## గిరిజన రిజర్వేషన్లపై రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి..) శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ధ్వజమెత్తారు. గిరిజన రిజర్వేషన్ల పెంపు రాష్ట్ర పరిధిలో ఉంటే అదే విషయాన్ని కేంద్రం అధికారికంగా ఇప్పటి వరకు ఎందుకు చెప్పలేదో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పాలన్నారు. రిజర్వేషన్లను రాష్ట్రం పెంచుకునే అవకాశం ఉంటే రిజర్వేషన్లను 10శాతానికి పెంచాలని అసెంబ్లీలో తీర్మానం చేసినప్పుడు బీజేపీ శాసనసభా పక్ష నాయకుడుగా కిషన్ రెడ్డి ఎందుకు మద్దతు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి పెంచుకుంటే కేంద్రం అడ్డుపడకుండా బాధ్యత తీసుకుంటానన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, నిజంగా గిరిజనుల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఈ రిజర్వేషన్లను రాష్ట్ర పరిధిలో 10శాతం పెంచుకోవచ్చని కేంద్రం నుంచి అధికారికంగా సమాధానం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఆలిండియా బంజారా సేవా సంఘం నూతన కమిటీ బుధవారం సత్యవతి రాథోడ్‌ను మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి వారిని సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. బంజారాల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు, పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి నూతన కమిటీకి సూచించారు. ఇన్ని రోజులు గిరిజనులను ఓటుబ్యాంకుగా వాడుకున్న కాంగ్రెస్, బీజేపీలు మరోసారి గిరిజనులను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు.మంత్రిని కలిసిన వారిలో ఆలిండియా బంజారసేవా సంఘ్ జాతీయ ఉపాధ్యక్షుడు కిషన్ సింగ్ రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుపావత్ కిషన్ నాయక్, కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ రామచంద్రు నాయక్, అసోసియేట్ అధ్యక్షులు ఆర్. మోహన్ సింగ్, మహిళా అధ్యక్షురాలు సరోజా సింగ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు గోపిచంద్ రాథోడ్, సభ్యులు రాంబాబు నాయక్, హరిసింగ్ జాదవ్ తదితరులున్నారు.

## వరుసగా ఎనిమిదో రోజు పెట్రో బాదుడు




(మొదటి పేజీ తరువాయి..) తీయాలంటేనే వాహనదారులు భయపడుతున్నారు. దేశీయ చమురు కంపెనీలు ప్రతి రోజు అటూ ఇటుగా పెట్రో, డీజిలపై 90 పైసల చొప్పున వడ్డిస్తూ సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయి. గత తొమ్మిది రోజుల్లో లీటరుపై మొత్తంగా రూ.5.60 భారం మోపాయి. పెట్రో బాదుడులో ఎనిమిదో రోజైన బుధవారం లీటరు పెట్రోలుపై 90 పైసలు, డీజిల్‌పై 87 పైసల చొప్పున పెంచాయి. దీంతో హైదరాబాద్‌లో లీటరు పెట్రోల్ ధర రూ.114.51కి చేరగా, డీజిల్ ధర రూ.100 దాటింది. ప్రస్తుతం డీజిల్ రూ.100.70కు చేరింది. ఇలా పెట్రో ధరలు రోజూ భగ్గుమంటున్నాయి. వరుసగా 8వ రోజూ వాహనదారులకు షాకిచ్చాయి ఆయిల్ కంపెనీలు. పెట్రోల్‌పై 90 పైసలు, డీజిల్‌పై 87 పైసలు పెంచేశాయి. లేటెస్ట్ హైక్‌తో, హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర 114 రూపాయల 51 పైసలకు చేరింది. పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యుల టెన్షన్‌ను పెంచుతున్నాయి. దేశంలోని ప్రధాన చమురు కంపెనీలు మార్చి 30 బుధవారం కొత్త పెట్రోల్, డీజిల్ ధరలను విడుదల చేశాయి. ఈరోజు మరోసారి దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం ఇది వరుసగా రెండో వారం. హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.114.52గా ఉంది. ఇదే సమయంలో లీటర్ డీజిల్ ధర రూ.100.71గా ఉంది. కరీంనగర్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.114.69గా ఉండగా.. లీటర్ డీజిల్ ధర ధర రూ.100.82గా ఉంది. ఖమ్మంలో పెట్రోల్ ధర రూ. 114.60గా ఉండగా.. డీజిల్ ధర రూ.100.77గా ఉంది. మెదక్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.114.63గా ఉండగా.. డీజిల్ ధర రూ.100.81గా ఉంది. రంగారెడ్డి జిల్లాలో లీటర్ పెట్రోల్ ధర రూ. 114.52 ఉండగా.. డీజిల్ ధర రూ.100.71గా ఉంది. వరంగల్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ. 114.02 పలుకుతుండగా.. లీటర్ డీజిల్ ధర రూ.100.23గా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన నగరాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు ఇలావున్నాయి. విజయవాడలో లీటర్ పెట్రోల్ రూ.116.39కు లభిస్తుండగా.. లీటర్ డీజిల్ ధర రూ.102.09లకు లభిస్తోంది. విశాఖపట్నంలో పెట్రోల్ ధర రూ.115.42 ఉండగా.. డీజిల్ ధర రూ. 101.27గా ఉంది. విజయనగరంలో లీటర్ పెట్రోల్ ధర రూ.115.58 లకు లభిస్తుండగా.. డీజిల్ ధర రూ.101.42గా ఉంది. కృష్ణా జిల్లాలో లీటర్ పెట్రోల్ ధర రూ. 116.25గా ఉండగా.. డీజిల్ ధర రూ.102.09గా ఉంది. గుంటూరు జిల్లాలో లీటర్ పెట్రోల్ రూ.116.39లకు లభిస్తుండగా.. డీజిల్ రూ.102.42లకు లభిస్తోంది. దేశ వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు ఇలావున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలోని లీటర్ పెట్రోల్ ధర రూ.101.01 గా ఉండగా.. లీటర్ డీజిల్ ధర రూ. 92.27 లకు లభిస్తోంది. ఇదే సమయంలో దేశ ఆర్థిక రాజధాని ముంబైలో లీటర్ పెట్రోల్ ధర రూ.115.88కు లభిస్తుండగా.. లీటర్ డీజిల్ ధర రూ.100.10 ఉంది. కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.110.52 చొప్పున ఉండగా.. డీజిల్ ధర రూ. 95.42 గా ఉంది. చెన్నైలో పెట్రోల్ ధర రూ. 106.88 ఉండగా.. డీజిల్ ధర రూ.96.76గా ఉంది. బెంగళూరులో లీటర్ పెట్రోల్ ధర రూ.106.46 పలుకుతుండగా.. డీజిల్ ధర రూ.90.49గా ఉంది. లక్నోలో లీటర్ పెట్రోల్ ధర రూ. 100.86 ఉండగా.. లీటర్ డీజిల్ ధర రూ.96.76గా ఉంది. ఇక దేశరాజధాని న్యూఢిల్లీలో 80 పైసల చొప్పున పెరగడంతో పెట్రోల్ రూ.101.01కి చేరగా, డీజిల్ రూ.92.27కు, ముంబైలో పెట్రోల్ రూ.115.88 (84 పైసలు), డీజిల్ రూ.100.10 (85 పైసలు), చెన్నైలో పెట్రోల్ రూ.106.69 (75 పైసలు), డీజిల్ రూ.96.76 (76 పైసలు), కోల్‌కతాలో పెట్రోల్ రూ.110.52 (84 పైసలు), డీజిల్ రూ.95.42 (80 పైసలు)గా ఉన్నాయి.

## ప్రజలకు అందుబాటులో అన్నిరకాల వైద్య సేవలు




(మొదటి పేజీ తరువాయి..) కాపాడే అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్టు సిస్టం కలిగిన అంబులెన్స్‌లు ఉన్నాయి. ఏప్రిల్ 2021 నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి వరకు నాలుగున్నర లక్షల మందికి సేవలు అందించడం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. ఎమర్జెన్సీ మెడికల్ సర్వీస్ మీద ప్రజల్లో మరింత విశ్వాసం కలిగించేందుకు, అంబులెన్స్ వెళ్లలేని ప్రాంతాలకు సైతం వెళ్లి వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో 50 బైక్ అంబులెన్స్‌లను ప్రభుత్వం ప్రారంభించిందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. మారుమూల గిరిజన ప్రాంత వాసుల కోసం ఐటీడీఏ పరిధిలో, హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి పట్టణ పరిధిలో ఇవి సేవలందిస్తున్నాయి. గిరిజన ప్రాంతాల్లో ఉన్న 25 అంబులెన్సులు ప్రతి నెల సగటున 750 ఎమ్జర్గ÷న్సీ కేసులకు సేవలందిస్తున్నాయి. ఏప్రిల్ 2021 నుంచి ఈ ఏడాది పిబ్రవరి వరకు దాదాపు 19వేల మందికి ఈ 50 బైక్ అంబులెన్స్ సేవలందాయని మంత్రి గుర్తు చేశారు. మారు మూల ప్లలెల నుండి గర్భిణులను ఆసుపత్రులకు, తిరిగి ఇంటికి చేర్చేందుకు 300 అమ్మ ఒడి వాహనాలను ఏర్పాటు చేసుకున్నాం. 2018 నుంచి ఇప్పటి వరకు 38లక్షల మంది గర్బిణులు రాష్ట్ర వ్యాప్తంగా అమ్మ ఒడి వాహనాల ద్వారా సేవలు పొందారని హరీశ్‌రావు పేర్కొన్నారు. గతంలో ఎవరైనా దవాఖానల్లో మరణిస్తే.. ఆ పార్థివ దేహాలను సొంతూళ్లకు తీసుకువెళ్లడం పెద్ద సమస్యగా ఉండేది. ఈ కష్టాన్ని, వేదనను మనసుతో అర్థం చేసుకున్న ప్రభుత్వం.. పార్థివ దేహాలను తరలించేందుకు 50 పరమపద వాహనాలను ఏర్పాటు చేసింది. అవసాన దశలో ఉన్న వారికి వైద్య సేవలు అందించేందుకు గాను దీనికి అదనంగా 30 ఆలన వాహనాలను ఏర్పాటు చేసుకున్నాం. ఇన్ని రకాల వాహనాలు ఏర్పాటు చేయడమే కాదు.. వాటి సేవలు నిర్విరామంగా, నిరాటంకంగా కొనసాగేలా అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నదని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## ఆలయాల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ కృషి

(మొదటి పేజీ తరువాయి..) అభివృద్ధికి విస్తృతమైన కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. వందల కోట్లతో ఆలయాల అభివృద్ధి, వసతుల కల్పన చేపడుతున్నామని వివరించారు. గడిచిన ఏడేండ్లలో పలు ఆలయాల అభివృద్ధికి కృషి చేశామని పేర్కొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి ఆలయాన్ని ప్రపంచం అబ్బురపడేలా పునఃనిర్మించుకుని ప్రారంభించుకున్నామన్నారు. అదేవిధంగా వేములవాడ, బాసర, కాళేశ్వరం, కొండగట్టు ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని తెలిపారు. ఆలయాల అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వమూ ఆలయాలకు నిధులు ఇవ్వలేదన్నారు. శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మంత్రి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంత్రికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు ఉన్నారు.

### బోరడోని చెరువులోకి వచ్చే కాలువను పూడ్చి ఇసుకను తరలించటం దారుణం

## అక్రమ రోడ్డుకు అడ్డంగ మట్టి పోసి గ్రామస్థుల నిరసన



**మునుగోడు, మార్చి 30 (అక్షర వెలుగు):** ఇసుక రవాణాను అడ్డుకునేందుకు పలివెల గ్రామ ప్రజలు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఇసుక క్వారీకి వెళ్లే అక్రమ రోడ్డును మట్టితో మూసివేసి తమ వినూత్న నిరసన తెలియజేశారు. కోతులారం చెక్‌డ్యాం నుంచి పలివెల గ్రామంలోని బోరాడోనీ చెరువులోకి వచ్చే కాలువను అక్రమంగా మూసివేసి కాలువ మీది నుంచి రోడ్డు వేసి ఇసుకను హైదరాబాదుకు తరలిస్తున్నవారిపై చర్యలు తీసుకోవడం లేదని, కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంటే అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి వెంకన్న మాట్లాడుతూ.. పక్కనే బారీ చెక్‌డ్యామ్ ఉండీ కూడా ఇసుక క్వారీకి ఎలా అనుమతి ఇస్తారని ప్రశ్నించారు. బోరాడోనీ చెరువులోకి వచ్చే కాలువను కూడా పూడ్చి రోడ్డును వేయడం దారుణం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలరాజు, ఎంపిటిసి కృష్ణయ్య, ఉపసర్పంచ్ బండ భాస్కర్ రెడ్డి, వార్డు మెంబర్లులు ముత్తయ్య, నవనీత నర్సిరెడ్డి, పంతంగి ధనమ్మ శీను, బక్క కృష్ణ, మాధగోని మల్లయ్య, మురళి గౌడ్, నాగ శేఖర్ రెడ్డి, రామలింగయ్య, అశోక్, శంకర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న చలాన్లపై తగ్గింపు గడువు ఏప్రిల్ 14 వరకు పొడిగింపు



**హైదరాబాద్, మార్చి 30 (అక్షర వెలుగు):** పెండింగ్‌లో ఉన్న చలాన్లపై రాయితీ గడువును మార్చి 31 నుంచి ఏప్రిల్ 14 వరకు పొడిగిస్తున్నట్లు తెలంగాణ హోంమంత్రి మహమ్మద్ మహమూద్ అలీ బుధవారం ప్రకటించారు రాష్ట్ర ముఖ్యమంత్రి, కె.చంద్రశేఖర్ రావు, ఇదే అనేక అభ్యర్థనలను అనుసరించి రాష్ట్ర "ప్రత్యేక" అవకాశం పొడిగించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 840 కోట్ల రూపాయల విలువైన 2.4 కోట్ల చలాన్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని హోంమంత్రి తెలిపారు. రూ. చెల్లించడానికి ఈ అవకాశం 250 కోట్లు, ఇప్పటివరకు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న చలాన్‌లను క్లియర్ చేయడం జరిగింది. గత రెండేళ్లలో కోవిడ్-19 కారణంగా పేద మరియు మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలిపారు. ఇంకా కుదరని వారిని మహమూద్ అలీ కోరారుఈ-చలాన్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ చెల్లింపు ద్వారా డిస్కౌంట్ ప్రయోజనాన్ని పొందడానికి మరియు వారి చలాన్‌లను క్లియర్ చేయడానికి వారి చలాన్‌లను చెల్లించడానికి.

## హైదరాబాద్: నుమాయిష్ 2022 ఏప్రిల్ 8న ముగుస్తుంది

**హైదరాబాద్, మార్చి 30 (అక్షర వెలుగు):** ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్, నుమాయిష్-2022 ఏప్రిల్ 8న ముగుస్తుందిఈ విషయాన్ని ఎగ్జిబిషన్ సొసైటీ అయిన నుమాయిష్ నిర్వాహకులు బుధవారం ప్రకటించారు. జనవరి 1న ప్రారంభోత్సవం జరిగిన ఒక రోజు తర్వాత మూసివేసిన తర్వాత, హైదరాబాద్ వార్షిక వాణిజ్య ప్రదర్శన నుమాయిష్ ఫిబ్రవరి 25న నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో తిరిగి ప్రారంభించబడింది. నిర్వహిస్తుందినుమాయిష్, ఎగ్జిబిషన్ నిర్వహణ కోసం పోలీసు కమిషనర్ మరియు రాష్ట్ర అగ్నిమాపక శాఖ నుండి అవసరమైన అనుమతులను పొందారు. ఈ కార్యక్రమం వారాంతపు రోజులలో సాయంత్రం 4 నుండి రాత్రి 10.30 వరకు మరియు వారాంతాల్లో సాయంత్రం 4 నుండి రాత్రి 11 గంటల వరకు నిర్వహించబడుతుంది. ఇది ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ యొక్క 81వ ఎడిషన్. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వ్యాపారులు మరియు అనేక ఇతర వ్యాపార సంస్థలు తమ ఉత్పత్తులను ఫెయిర్‌లో విక్రయించడానికి స్టాళ్లను ఏర్పాటు చేశారు

## మహేష్ బ్యాంక్ హ్యాకింగ్ కేసులో ముగ్గురు నైజీరియన్లు, 22 మంది భారతీయులు అరెస్ట్




**హైదరాబాద్, మార్చి 30 (అక్షర వెలుగు):** ఎ. సర్వర్‌లను హ్యాక్ చేసిన ఐదుగురు నైజీరియన్లు, వారిలో ఒకరు కీలక కుట్రదారు, మరో 22 మందిని నగర పోలీసులు ఇక్కడ అరెస్టు చేశారు. మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మరియు మోసపూరితంగా రూ. 12.48 కోట్లు బదిలీ చేయడం.ఈ ఏడాది జనవరిలో ఈ నేరం జరిగింది. ప్రధాన నైజీరియన్ కుట్రదారుని ఇక్వా స్టీఫెన్ ఓర్జీగా గుర్తించారు, అతని మారుపేరు 'క్యాపిటల్'తో మరొక నైజీరియన్‌తో కలిసి జనవరి 24న మహేష్ బ్యాంక్ సర్వర్‌లను హ్యాక్ చేసి రూ. 12.48 కోట్లను బదిలీ చేశారు. నాలుగు బ్యాంకు ఖాతాలు. వారిద్దరూ నగరానికి వచ్చి కూకట్‌పల్లిలోని ఒక మాల్‌ను సందర్శించి అక్కడ కూర్చుని తమ కార్యకలాపాలను ముగించుకున్నారని హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. మరీ ముఖ్యంగా పోలీసుల సకాలంలో చర్య కారణంగా మరో రూ.2.08 కోట్లు వచ్చాయి. మరో రూ. 1.08 ఆదా అయిందితప్పుడు లబ్ధిదారుల వివరాల కారణంగా కోటి తిరిగి బ్యాంకుకు చేరింది.మోసగాళ్లు దాదాపు రూ. 9.48 కోట్లు స్వాహా చేశారు." అని ఆనంద్ పేర్కొన్నారు. నాలుగు ఖాతాల నుంచి మళ్లీ 115 వేర్వేరు ఖాతాలకు, మళ్లీ మరో 398 ఖాతాలకు నగదు బదిలీ చేసినట్లు కమిషనర్ తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న 938 ఏటిఎం నుండి డబ్బులో కొంత భాగం విత్‌డ్రా చేయబడింది.

## బంగారంతో పోటీపడుతున్న మిర్చి



(మొదటి పేజీ తరువాయి..) చూపిస్తున్నారు. ధర అధికంగా ఉన్న చోటికి తమ పంటలను తరలిస్తున్నారు. మార్కెట్‌లో మంచి ధర పలకడంతో రాయలసీమ రైతులు ఫుల్ ఖుషీగా ఉన్నారు. దేశంలోనే కొత్త రికార్డును నమోదు చేసింది. గోల్డ్ రేట్‌ను క్రాస్ చేసింది. తులం బంగారం 50వేలు ఉంటే.. క్వింటా దేశీ మిర్చ 52వేలకు చేరుకుంది. ఇది దేశంలో రికార్డు ధర. గతంలో ఎన్నడూ లేని ఈ ధరను చూసి రైతులే షాక్ తింటున్నారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో ఈ రికార్డు ధరలు నమోదవు తున్నాయి. మొన్నటి వరకు క్వింటా 50 వేలు ఉన్న ధర ఒక్కసారిగా 52 వేలకు చేరుకుంది. ఇది దేశీయ మార్కెట్ చరిత్రలోనే ఆల్‌టైమ్ రికార్డ్ అని రైతులు అంటున్నారు. పంటను మార్కెట్‌కు తీసుకొస్తున్న రైతులు ధరలను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే.. పొలాల్లో ఉత్పత్తి తక్కువగా వచ్చినా.. ఈ రికార్డు ధరలను చూస్తున్న అన్నదాత కళ్లలో ఆనందం కనిపిస్తోంది. అటు.. పత్తికి సైతం రికార్డు రేట్లు పలుకుతున్నాయి. నిర్మల్ జిల్లా భైంసా మార్కెట్‌లో తెల్ల బంగారానికి ఆల్ టైమ్ రికార్డు ధర పలుకుతోంది. క్వింటా పత్తి ధర 11వేలు దాటింది. ఇవాళ క్వింటా పత్తి ధర ఏకంగా 11వేల 2 వందలకు చేరింది. పక్కన ఉన్నమహారాష్ట్రలోని ధర్మబాద్ మార్కెట్‌లో 12వేలు పలుకుతోంది.

# శతకాలు సమాజానికి నైతిక విలువలు నేర్పిస్తాయి




**కరీంనగర్, మార్చి 30 (అక్షర వెలుగు):** శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో విశ్రాంత ఆచార్యులు డా.బొద్దుల లక్ష్మయ్య గారు రచించిన శ్రీ రఘురామా శతకం పుస్తకం ఆవిష్కరణ జరిగింది. కళాశాల తెలుగు విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. కల్వకుంట రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శతకాలు సామాజిక, నైతిక, మానవీయ విలువలు పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తెలుగు విభాగం అధ్యక్షులు డా. కొత్తిరెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ సాహిత్యం ద్వారా విద్యార్థులు చదువుతో పాటు సంస్కారం నేర్చుకుంటారని కాబట్టి ఇట్లాంటి పుస్తకాలు ఇంకా రావాలని అన్నారు. కళాశాల అధ్యాపకులు డా. టి.ప్రమోద కుమార్, డా. పి. విశ్వప్రసాదు పుస్తక పరిచయం చేసారు. డా. తుమ్మోరి లక్ష్మణరావు కావ్యగానం చేయగా డా. ఎం సంపత్ కుమార్ రెడ్డి మరియు డా. కె. శారద అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత డా. బొద్దుల లక్ష్మయ్య తన శతకం పుస్తక ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం. ఏ. తెలుగు విద్యార్థులు తాము రాసిన కవితలను పఠనం చేశారు. తెలుగు అధ్యాపకులు డా. పి. అశోక్, పి. శంకర్, డా. పి. చైతన్య, పి. అనిల్ కుమార్, ఏ. నిరోష మరియు ఎం.ఏ. తెలుగు విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో తితిదే శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం

రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

స్థల పరిశీలన చేసిన మంత్రి, కలెక్టర్, తితిదే ప్రతినిధులు



**కరీంనగర్, మార్చి 30 (అక్షర వెలుగు):** కరీంనగర్ లో ఉత్తర తెలంగాణ దివ్య క్షేత్రంగా తి తి దే శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఏడాదిన్నర లోగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. నగరంలోని పద్మానగర్ పశుసంవర్ధక శాఖ ఆవరణలోని స్థలాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, మేయర్ సునీల్ రావు, టి టి డి హైదరాబాద్ లోకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ భాస్కర్ రావు, తెలుగు దినపత్రిక సి.ఎం.డి దీవకొండ దామోదరరావు, ఈఈ నరసింహ మూర్తి, స్థపతి రవికాంత్ తదితరులతో కలసి పరిశీలించారు. ల్యాండ్ సర్వే సహాయ సంచాలకులు అశోక్, సర్వేయర్లు మంత్రికి స్థల కొలతలను వివరించారు. సుమారు పది ఎకరాల స్థలంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణం జరుగుతుందని మంత్రి తెలిపారు. భక్తులకు అత్యంత ప్రీతి పాత్రుడైన శ్రీనివాసుని ఆలయాన్ని సీఎం కేసీఆర్ సంకల్పంతో భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, కార్పొరేటర్లు, అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థిని ఎంపిక



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 30 (అక్షర వెలుగు):** 49 వ రాష్ట్రస్థాయి పోటీలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ఏడు నమూనాలు ఎంపికయ్యాయి అని డి ఈ ఓ సోమశేఖర శర్మ ఒక ప్రకటన లో వెల్లడించారు . వీరిలో ఎక్సలెంట్ భాషా హై స్కూల్ కు చెందిన విద్యార్థిని శ్రీవిద్య జ్యోతిర్మయి రాష్ట్ర స్థాయి లో జరిగే పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని అభినందన సభ లో యాజమాన్యం తెలిపారు. ఈ పరికరం కొండ ప్రాంతాల్లో గల మలుపుల దగ్గర జరిగే ప్రమాదాలను నివారించేందుకు ఎక్సలెంట్ భాషా హై స్కూల్ బయ్యారం విద్యార్థి 9వ తరగతి శ్రీవిద్య జ్యోతిర్మయి తయారు చేసిన సేఫ్ జర్నీ ఇన్ ఘాట్ రోడ్స్ పరికరాన్ని తయారు చేసింది . ఈ ప్రాజెక్టు పని చేసే విధానం కొండ ప్రాంతాల్లో గల ప్రమాదపు మలుపు లో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు యొక్క స్థితిని రిఫరెన్స్ పాయింట్ ఏ , బి గా అనుకున్నట్లయితే ఏ లో ఉన్న వ్యక్తి కి బి పాయింట్ లో ఉన్న వాహనం యొక్క వివరాలు బరువు ఆధారంగా కారు లారీ బైక్ మొదలైనవి ఏ పాయింట్ నుండి ఎంత దూరంలో ఉంది అనేది డిస్ప్లే బోర్డు ద్వారా ఏ , బి పాయింట్ల లో గల డ్రైవర్స్ కు సమాచారం అందుతుంది .ఎవరు ముందు వస్తున్నారో తెలపడం ద్వారా ప్రయాణం క్షేమంగా సాగుతుంది . ఈ విధంగా ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చు కార్యక్రమంలో ఎక్సెంట్ భాషా హై స్కూల్ కరస్పాండెంట్ మాట్లాడుతూ మా పాఠశాల నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికవ్వడం చాలా సంతోషాన్ని ఇచ్చింది, అభినందిస్తూ ఆ విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో ఇంకా రాణించాలని ఆ విద్యార్థిని ఆశీర్వదించారు. పాఠశాల డైరెక్టర్స్ ఖాదర్, యాకూబ్ షరీఫ్, ముక్కు వెంకట నర్సారెడ్డి, బండారు నరేంద్ర, పాఠశాల కరస్పాండెంట్ యూసఫ్ షరీఫ్, ,ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోడు భూముల సమస్యను పరిష్కరించాలని

ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం కోసం ఎప్రిల్ 9న పాల్వంచలో జరిగే ప్రదర్శన, సదస్సును జయప్రదం చేయండి




భద్రాద్రి కొత్తగూడెం, మర్చి 30(అక్షర వెలుగు): పోడు భూముల సమస్యతో పాటు ప్రజల మౌలిక సమస్యలు పరిష్క రించాలని ఏప్రిల్ 9 న సిపిఐఎంఎల్ న్యూడె మో క్రసీ ఆధ్వర్యంలో పా ల్వంచలో జరిగే ప్రదర్శన, సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నేత మోర రవి పిలుపునిచ్చారు. బుధవారం పాల్వంచలో న్యూడెమోక్రసీ కార్యాలయంలో ప్రదర్శన సదస్సుకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరించారు అనంతరం ఐ.ఎఫ్.టి.యు జిల్లా ఉపాధ్యక్షుడు గౌని నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కామ్రేడ్ మోర రవి ప్రసంగిస్తూ ఏజెన్సీలో ఆదివాసీ గిరిజనుల పోడు భూములను ఫారెస్ట్ అధికారులు ట్రంచ్ లు కొడుతూ గత ఇరవై ముప్పై సంవత్సరాల నుంచి సాగుచేసుకుంటున్న భూమిని ఫారెస్ట్ అధికారులు ప్రభుత్వం కుట్రపన్ని గుంజుకుని ప్రైవేట్ సంస్థలకు దారాదత్తం చేస్తున్నాయని ఇలాంటి ఆలోచన ఉపసంహరించుకో వాలని అన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలు దళిత బంధు, కళ్యాణ్ లక్ష్మి, పెన్షన్స్, సొంత ఇంటి స్థలంలో ప్రభుత్వమే డబల్ బెడ్రూమ్ ఇల్లు కట్టించి, అందరికీ సమానంగా వర్తింపజేయాలని, నిరుద్యోగులకు నోటిఫికేషన్లో ప్రకటించిన విధంగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, విద్యార్థుల యొక్క సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి పెట్రోలు, డీజిల్ , నిత్యావసర సరుకుల ధరలు పెంచుతున్నారని దీంతో పేద మధ్యతరగతి వర్గం మోయలేని ధరల భారం తో బతకలేని పరిస్థితి నెలకొందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 9న పాల్వంచ లో జరిగే భారీ ప్రదర్శన , సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి. వెంకట్రామయ్య , ఆవునూరి. మధు జిల్లా నాయకులు ఎస్కె ఉమర్, ముక్తి సత్యం గుండాల మండల ఎమ్పిపిపాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు గౌని నాగేశ్వరరావు ఏఐకెఎం జిల్లా కోశాధికారి జక్కుల రాంబాబు, ఉపేందర్, వైయస్ రెడ్డి, దూలయ్య, సీతక్క,వీరభద్రం,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీనిధిలో కరీంనగర్ జిల్లా మెప్మాకు రెండవ స్థానం, అవార్డ్‌కు ఎంపిక




**కరీంనగర్, మార్చి 30 (అక్షర వెలుగు):** 2020-21 ఆర్థిక సంవత్సరానికి గాను కరీంనగర్ జిల్లా మెప్మా కు రెండవ స్థానం దక్కింది. మెప్మా మహిళా సంఘాలు తాము తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించారు. రుణ బకాయి శాతం 0.37 మాత్రమే . తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని తిరిగి సక్రమంగా చెల్లించడం వల్ల ఎన్‌పిఏ ను 0.37 శాతం కు తగ్గించగలిగారు అవార్డ్ ను బుధవారం నాడు రాజేంద్రనగర్ పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి మంత్రి ఎరబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా పిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్ అందుకున్నారు. 2019-20 సంవత్సరానికి గాను కరీంనగర్ డిఆర్‌డిఓ కు 3వ స్థానం లభించింది. మంత్రి చేతుల మీదుగా కరీంనగర్ డిఆర్‌డిఓ అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు, మెప్మా సిబ్బందికి , స్త్రీనిధి మేనేజర్లకు, సెర్పు సిబ్బందిని జిల్లా కలెక్టర్ కర్ణన్, అదనపు జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్, డిఆర్‌డిఓ శ్రీలత రెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాల్లో ఆర్థిక క్రమశిక్షణ కోసం మరింత కృషి చేస్తామని తెలిపారు.

# మల్లన్న పై చర్యలు తీసుకోవాలి అమర వీరుల స్తూపం వద్ద నిరసన

డిసిపికి ఫిర్యాదు చేసిన బొంకురి నిఖిల్



**పెద్దపల్లి, మార్చి 30 (అక్షర వెలుగు):** ప్రజా ప్రతినిధులను, అధికారు లను దూషిస్తూ వారి పరువుకు భంగం కలిగిస్తున్న చింతపండు నవీన్ అలియాస్(తీన్మార్ మల్లన్న)పై చర్యలు తీసుకోవాలని టీఆర్ఎస్ నాయకులు పెద్దపల్లి అమరవీరుల స్తూపం వద్ద నిరసనకు దిగి.. మల్లన్నకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పెద్దపల్లి డీసీపీ రవీందర్‌ను కలిసి మీడియాను అడ్డం పెట్టుకుని పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, ఎస్సై రాజేష్‌లను దూషిస్తూ వారి పరువుకు తీన్మార్ మల్లన్న భంగం కలిగించారని వివరించారు. ఈ విషయంపై విచారణ జరిపి చింతపండు నవీన్‌పై చట్టరీత్యా చర్య తీసుకోవాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అక్కా, చెల్లెళ్ల మధ్య జరిగిన భూ వివాదంలో ప్రజాప్రతినిధులను, అధికారులను దూషించడం సిగ్గుచేటన్నారు. భూమి వివాదం కోర్టులో ఉన్న సమయంలో పోలీసులు, ప్రజాప్రతినిధులు ఏం చేస్తారని ప్రశ్నించారు. బ్లాక్ మెయిలర్ మల్లన్న బేషరతుగా ఎమ్మెల్యేతో పాటు ఎస్ఐకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ,బొంకురి నిఖీల్, కాశి పాక వాసు, వెన్నం రవీందర్, బొంకురి నిఖిల్, తాళ్ల కళ్యాణ్, కొంకటి లింగమూర్తి, బొంకురి అఖిల్, మహేష్, మనికంట, శ్రీను, హరీష్, చిన్ను, జునెర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# నిరంతరం రక్షణ చర్యలను కొనసాగించడం ద్వారానే రోడ్డు ప్రమాదాల నియంత్రణ

రాష్ట్ర రోడ్డు భద్రత విభాగం అడిషనల్ డిజిపి సందీప్ శాండిల్య




**కరీంనగర్, మార్చి 30 (అక్షర వెలుగు):** నిరంతరం రక్షణ చర్యలు కొనసాగించడం ద్వారానే రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించవచ్చని రాష్ట్ర రోడ్డు భద్రత విభాగం ఆడిషనల్ డిజిపి సందీప్ శాండిల్య అన్నారు.రాష్ట్రంలో గత సంవత్సర కాలం నుండి 500 ప్రమాదాలను నియంత్రించామని పేర్కొన్నారు. కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలో బుధవారం నాడు కరీంనగర్, రామగుండం కమిషనరేట్లు, సిరిసిల్ల, జగిత్యాల, సిద్దిపేట జిల్లాలకు చెందిన పోలీసు అధికారులతో రాష్ట్ర రోడ్డు భద్రత విభాగం అడిషనల్ డీజీపీ సందీప్ శాండిల్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అతివేగం ఓవర్ లోడ్ నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్లే ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పోలీస్ శాఖ రవాణా, రోడ్లు భవనాల శాఖ అధికారుల సమన్వయంతో ముందుకు సాగుతూ రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రహదారుల్లోని పెద్దపెద్ద కూడళ్ల వద్ద ఏపుగా పెరిగి ఉన్న చెట్లు మొక్కలను తొలగించాలని చెప్పారు. రాష్ట్ర జాతీయ రహదారులోనే ఎక్కువశాతం ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా పోలీసు శాఖ గ్రామాల్లో కళా బృందాలతో అవగాహన కార్యక్రమాలను కొనసాగించడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా, పెట్రోల్ బంకుల వద్ద ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న పరిస్థితులపై అవగాహన కల్పిస్తూ బ్యానర్ లను ఏర్పాటు చేయడంతో పాటు ప్రయాణికులను చేరవేసే ప్రైవేటు వాహనాల పై పోస్టర్లను అంటించే కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని వివరించారు. రోడ్డు నియమ నిబంధనలు పాటించక పోవడం వల్లనే ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ విషయాన్ని వాహనదారులు గుర్తించాలని సూచించారు. రహదారి భద్రత మనందరి బాధ్యత పేరిట రూపొందించిన ఫ్లెక్సీలు బ్యానర్లను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ వి సత్యనారాయణ మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రమాదాల నివారణకు వివిధ రకాల చర్యలను కొనసాగిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో రామగుండం, కరీంనగర్ కమిషనర్లు చంద్రశేఖర్ రెడ్డి, వి సత్యనారాయణ, సిద్దిపేట జగిత్యాల ఎస్పీలు రాహుల్ హెగ్డే, సింధు శర్మ, సిద్దిపేట అడిషనల్ ఎస్పి ఎస్ మహేందర్ లతో పాటు అడిషనల్ డిసిపి ఎస్ శ్రీనివాస్(ఎల్, ఓ), జి చంద్రమోహన్ (పరిపాలన) ఏసీపీ లు తుల శ్రీనివాసరావు, విజయసారథి, మదన్ లాల్, సి.ప్రతాప్, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ లతోపాటు పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం పై అవగాహన సదస్సు లో అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్



**కరీంనగర్ మార్చి 30 (అక్షర వెలుగు):** ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసు కొని ఆర్థికంగా ఎదగాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. బుధ వారం కలెక్టరేట్ ఆడిటో రియంలో ప్రధాన మంత్రి మధ్య సంపద యోజన పై జాతీయ సహకార అభివృద్ధి సంస్థ హైదరాబాద్, జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మత్స్యకారులకు, సమీకృత మత్స్య సంపద పథక లబ్ధిదారులకు మరియు నీలి విప్లవ పథకం లబ్ధిదారులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్యకారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఫిష్ ప్రాసెసింగ్, ఎఫ్ఎఫ్‌పిఓ ల ఏర్పాటు, మహిళా గ్రూపులకు పథకాలు, విలువ ఆధారిత ఉత్పత్తులపై, కోల్డ్ స్టోరేజ్ ల ఏర్పాటుపై దృష్టి సారించాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల జలాశయాలన్నీ నీటితో కళకళలాడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను అందజేస్తుందని అన్నారు. మత్స్యకారులు మత్స్య సంపదను అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఎంసిడిసి హైదరాబాద్ రీజినల్ డైరెక్టర్ వంశీకృష్ణ దుబాసి మాట్లాడుతూ మత్స్యకారులు ప్రభుత్వ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర మత్స్యశాఖ డిప్యూటీ జనరల్ మేనేజర్ జి. సుజాత మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య యోజన సంపదను మత్స్యకారులు అందరూ వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ పథకాలు, మత్స్య సంపద యోజన పథకాలపై మత్స్యకారులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా మత్స్య శాఖ అధికారి జి. రాజ నరసయ్య, కరీంనగర్,జగిత్యాల, పెద్దపల్లి సిరిసిల్ల జిల్లాల మత్స్యశాఖ అధికారులు సాయి ప్రసాద్ , భాస్కర్ , జిల్లా మత్స్య సహకార సంఘం మాజీ అధ్యక్షుడు పాలు లక్ష్మణ్, గంగాధర కనకయ్య, ఎఫ్ డి ఓ విజయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు లోడింగ్ పెంచండి, లారీ యజమానులను ఆదుకోండి

ఏరియా జిఎం జక్కం రమేష్ గారిని కలిసిన అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి30 (అక్షర వెలుగు):** మణుగూరు ఏరియా లో సింగరేణి యాజమాన్యం బొగ్గు లోడింగ్ పెంచాలని స్థానిక టిప్పర్ మరియు బాడీ బండ్ల యజమానులను ఆదుకోవాలని కోరుతూ ఏరియా అఖిల పక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో లారీ మరియు టిప్పర్ యజమానులు బుధవారం సాయంత్రం ఏరియా జిఎం శ్రీ జక్కం రమేష్ గారిని కలిసారు బొగ్గు లోడింగ్ లేకపోవడం అప్పులు చేసి లారీలను కొనుగోలు చేయటం కిస్తీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు పడటం లోడింగ్ నమ్ముకుని అనేకమంది సింగరేణి భూ నిర్వాసితులు డ్రైవర్లు సింగరేణి మాజీ ఉద్యోగులు అప్పు చేసి లారీలు టిప్పర్లు కొనుగోలు చేశారని తగ్గిపోవడంతో ఫైనాన్స్ వాళ్ల ఒత్తిడి ఎక్కువై కూడా ఆందోళనకు గురవుతున్నారని జి ఎం గారికి లిఖిత పూర్వకంగా ముఖాముఖి కూడా వారి ఆవేదన తెలిపామని నాయకులు జి ఎం గారికి విన్నవించారు యాజమాన్యం సానుకూలంగా స్పందించి లోడింగ్ పెంచుటకు హామీ ఇవ్వడం పట్ల అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు లారీ యజమానులు సంతోషం వ్యక్తం చేశారు తమకు లారీలు తప్ప వేరే దిక్కు లేదని యాజమాన్యం ఇచ్చిన హామీ అమలు చేయాలని వారు కోరారు, ఈ సందర్భంగా జిఎం శ్రీ జక్కం రమేష్ గారికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు సిపిఐ నుండి అయోధ్య సిపిఎం నుండి కొడిశాల రాములు ,కాంగ్రెస్ పార్టీ నుండి చందా సంతోష్ కుమార్, నవీన్ గారు ,తెలుగుదేశం పార్టీ నుండి వాసిరెడ్డి చలపతిరావు, చారి, ఐ.ఎఫ్.టి.యు నుండి మిడిదొడ్ల నాగేశ్వరరావు కోల్ ట్రాన్స్ పోర్ట్ నుండి లక్ష్మయ్య చౌదరి , శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అంగడి(సంత) నీ ప్రారంభించిన జానంపేట సర్పంచ్,బాడిశ మహేష్.



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 30 (అక్షర వెలుగు ):** పినపాక మండలం జానంపేట గ్రామ పంచాయతీలో, నూతనంగా ఏర్పాటుచేసిన అంగడి (సంత) ను ప్రారంభించిన. జానంపేట సర్పంచ్, బాడిశ మహేష్.ఆత్మ కమిటీ చైర్మన్, పటేల్ భద్రయ్య. సొసైటీ చైర్మన్ రవి శేఖర్ వర్మ. ఈ సందర్భంగా బాడిశ మహేష్ మాట్లాడుతూ జానంపేట పంచాయతీ గ్రామ ప్రజలు అందరూ చుట్టుపక్కల గ్రామాల పరిసరప్రాంతాలు అందరూ ఈ సంత వాడుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు నెంబర్ ,బెడద సురేందర్. గాండ్ల అశోక్. పొనుగోటి నరసింహారావు. గ్రామ పెద్దలు,ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# మృగంలా రెచ్చిపోయిన కామాంధుడు

స్పృహ కోల్పోయిన బాలికపై అత్యాచారం



**వికారాబాద్, మార్చి 30 (అక్షర వెలుగు):** కామవాంచ తీర్చుకునేందుకు మృగంలా మారాడు. ఇద్దరి మధ్య తోపులాట లో బాలిక తలను పక్కన ఉన్న చెట్టుకు గుద్దాడు. బాలిక స్పృహకోల్పోయిందని తెలిసీ రెచ్చిపోయి అత్యాచారానికి పాల్పడ్డాడు. బుధవారం పత్రికా సమావేశం లో వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి కేసు వివరాలను వెల్లడించారు.వికారాబాద్ జిల్లా పూడూరు మండలం అంగడి చిట్టెంపల్లి గ్రామంలో పదో తరగతి చదువుతున్న బాలికకు గత యేడాది నుంచి అదే గ్రామానికి చెందిన మహేందర్(20)తో పరిచయం ఏర్పడింది. ఈ విషయం కుటుంబీకులకు తెలియడంతో సంఘటనకు రెండు రోజుల ముందే బాలికను కుటుంభీకులు మందలించారు. ఈ విషయం బాలిక మహేందర్‌కు తెలిపింది. ఇద్దరు కలుసుకునేందుకు వీలు లేకపోకుండా పోయింది. ఈ క్రమంలో హత్య జరిగిన రోజు సోమవారం తెల్లవారు జామున బాలిక.. మహేందర్ గ్రామ శివారులో కలుసుకున్నారు. ఇద్దరు కాసేపు మాట్లాడుకున్నాక ఇద్దరిని ఇక కలవనివ్వరని తన కోరికను తీర్చాలని మహేందర్ బాలికను ఒత్తిడి చేశాడు. ఇందుకు బాలిక అంగీకరించకపోవడంతో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. ఈ తోపులాటలో మహేందర్( నాని )అనే వ్యక్తి ఆ బాలిక ను పక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టాడు. ఈ క్రమంలో బాలిక స్పృహకోల్పోయింది. అప్పటికే కామవాంచలో ఉన్న మహేందర్ ఎలాగైనా కోరిక తీర్చుకోవాలని మృగంలా మారాడు. బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డే క్రమంలోనే బాలిక మృతి చెందింది. గమనించిన మహేందర్ అక్కడి నుంచి పరారయ్యాడు. కుటుంభీకులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు ఎఎస్పీ రషీద్, సీఐలు విచారణ ముమ్మరం చేశారు. నిందితున్ని అదుపులోకి తీసుకుని విచారించగా నిందితుడు నేరాన్ని అంగీకరించాడు. ఈ మేరకు నిందితున్ని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పత్రిక ప్రకటన లో వెల్లడించారు.

జనం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
www.aksharavelugu.com
తెలుగు దిన పత్రిక

## ప్రణాళికతో చదివి పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలి

ప్రముఖ మనస్తత్వ నిపుణులు డాక్టర్ పూర్ణ కృష్ణ



**సంగారెడ్డి, అందోల్ మార్చి 30(అక్షర వెలుగు):** నియోజకవర్గం లో ప్రణాళికతో చదివి పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని ప్రముఖ మనస్తత్వ నిపుణులు డాక్టర్ పూర్ణ కృష్ణ పేర్కొన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం పుల్కల్ మండలం గొంగళూరు, ముదిమాణిక్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా విద్యాధికారి రాజేష్ పాఠశాల వరకు ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులను ఉత్సాహ పరిచేందుకు పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహింస్తున్నట్లు చెప్పారు. ఒక లక్ష్యం నిర్ణయించుకొని చదవాలని సూచించారు. సంకల్పం ఉంటే విజయం సాధించగలరు అని వివరించారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయుల శ్రీధరరావు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## మంగళ్ పల్లి బస్ స్టాప్ వద్ద మొద్దు అమరేందర్ రెడ్డి జ్ఞాపకార్థంగా చలి వేంద్రం ఏర్పాటు



**ఇబ్రహీంపట్నం, మార్చి 30 (అక్షర వెలుగు):** ఇబ్రహీంపట్నం నియోజక వర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ మంగళ్ పల్లి బస్ స్టాప్ దగ్గర మొద్దు అమరేందర్ రెడ్డి జ్ఞాపకార్థం బుధవారం మొద్దు అంజి రెడ్డి ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెరాస పార్టీ రాష్ట్ర నాయకులు ఆదిభట్ల కోఆప్షన్ నెంబర్ పల్లె గోపాల్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవికాలంలో పదిమంది దాహం తీర్చిన వారు ఎనలేని సేవ చేసినట్లు అనీ, మంగళపల్లి లో కాలేజీలు ఎక్కువగా ఉండడం వల్ల కాలేజీ యువతీ యువకులకు, పాదచారులకు, ప్రయాణికులకు చలివేంద్రాన్ని ప్రారంభించామని కావున ప్రతి ఒక్కరు చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ ప్రెసిడెంట్ కొప్పు జంగయ్య , పల్లె గోపాల్ గౌడ్, కౌన్సిలర్స్ సంధ్య దయాకర్, కృష్ణారాజు, మౌనిక సుధాకర్ గౌడ్, కో ఆప్షన్ మెంబర్ రసూల్, రైతు బంధు కమిటీ మెంబర్ వనం దర్శన్, పైళ్ళ శీను, టిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ పైళ్ల తిరుమల రెడ్డి, వీరారెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేష్, రాజు, బూడిద వెంకటేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, దర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల వడ్లు కేంద్రం కొనాలని జడ్పీ తీర్మానం

**ములుగు, మార్చి 30 (అక్షర వెలుగు):** జిల్లా కేంద్రంలో బుధవారం రోజున ములుగు జిల్లా పరిషత్తు కార్యాలయంలో ప్రత్యేక అత్యవసర సర్వసభ్య సమావేశం ములుగు జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ శ్రీ కుసుమ జగదీష్ అధ్యక్షతన నిర్వహించారు ఈయొక్క కార్యక్రమంలో ములుగు జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ కుసుమ జగదీష్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతుల పక్షాన వడ్ల కొనుగోలు విషయంలో కేంద్రంతో యుద్ధం ప్రకటించారు ఎన్నో మార్లు రైతుల కోసం రోడ్లు ఎక్కి ఉద్యమాలు చేశాం అయిన కానీ కేంద్రం మన మీద సవతి తల్లి ప్రేమ చూపిస్తూ వివక్ష చూపిస్తుంది ఇవన్నీ తెలంగాణ రాష్ట్ర రైతులు ముఖ్యంగా గమనించాలి అన్ని రాష్ట్రాల్లో కేంద్రం వడ్లు కొనుగోలు చేసిన విధానం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలి అని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర రైతుల పైన వివక్ష చూపొద్దు ప్రతి వడ్ల గింజను కొనుగోలు చెయ్యాలి కేంద్ర ప్రభుత్వం యాసంగిలో వడ్ల పంటను పూర్తిగా కొనుగోలు చేయాలి అని ప్రత్యేక సర్వ సభ్య సమావేశం నిర్వహించి తీర్మానం ప్రవేశపెట్టి ప్రధాన మంత్రినరేంద్రమోదీ గారికి కేంద్ర మంత్రి ప్రియుష్ గోయలు గారికి తీర్మానం పత్రాలను పోస్ట్ చేశారు ఈయొక్క తీర్మానం జడ్పీ వైస్ ఛైర్మన్ బడే నాగజ్యోతి ప్రవేశ పెట్టగా జడ్పీ సభ్యులు అందరూ ఏక గ్రీవంగా ఆమోదం తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో వీరి వెంట జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగ జ్యోతి జడ్పీ ఫ్లోర్ లీడర్ తుమ్మల హరిబాబు జడ్పీటీసీ పాయం రమణ గై రుద్రమదేవి తల్లడి పుష్పాలత జడ్పీ కోప్షన్ వాలియాబీ రియాజ్ మీర్జా శ్యామల స్వర్ణ లత ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య,గొంది వాణి శ్రీ డిప్యూటీ సీఈఓ రమాదేవి వ్యవసాయ శాఖ అధికారి గౌస్ హైదర్ జడ్పీ ఆఫీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## పోల్కంపల్లి లో సహకార సంఘం సర్వ సభ్య సమావేశం



**ఇబ్రహీంపట్నం, మార్చి 30 (అక్షర వెలుగు):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీ ంపట్నం మండలం పోల్క ంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘం యొక్క సర్వ సభ్య సమా వేశం బుధవారం రోజున సంఘ ఆవ రణలో జరప డం జరి గింది. సంఘ సిబ్బంది చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పీ లక్ష్మయ్య అధ్యక్షతన సమావేశం ప్రారంభించడం జరిగింది. సహకార సంఘం చైర్మన్ చిన్న గంట రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, సంఘంలో బంగారు నగలపై అప్పులు ఇస్తున్నామని, పార్టీ అప్పులను సంఘం నందలి డిపాజిట్లను చూసుకుని మంజూరు చేస్తామని, మంజూరు చేసిన అప్పులకు వందకి 12.5% అనగా 1.04 పైసల చొప్పున ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అప్పులు తీసుకున్న వారు నెలకు ఒక్కసారి వడ్డీ చెల్లించాలని మరియు మొత్తం అసలు మరియు వడ్డీ ,ఒక సంవత్సరం లోపల చెల్లించాలని చెల్లించని ఎడల బంగారం వేలం వేయడం జరుగుతుందని తెలియజేశారు. పంట అప్పులు పొందిన సభ్యులు ప్రతి ఆరు నెలలకు ఒకసారి అసలు వడ్డీ చెల్లించాలని వారికి వెంటనే మరల అప్పులు ఇస్తామని మరియు 7 శాతం వడ్డీ వస్తుందని,, హౌసింగ్ లోన్ పైన అప్పులు తీసుకున్న వారు మూడు నెలలకొకసారి క్రీస్తు చెల్లించాలని క్రీస్తు చెల్లించని అపరాధ వడ్డీతో సహా వసూలు చేస్తామని మరల మూడు సార్లు వాయిదా పడిన ప్లాట్ వేలం వేయడానికి సంబంధించిన లీగల్ మొత్తం ఇతర జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వారి ఆధీనంలో వేయబడును కాబట్టి దీనికి సంబంధించిన లీగల్ ఫీజులు దగ్గర వసూలు చేస్తామని, ఇతర బ్యాంకుల నందు కాకుండా , సహకార సంఘము నందు పైసలు డిపాజిట్ చేయాలని సంఘము ను అభివృద్ధి పరచాలని సభ్యులను సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిన్న గంటి రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వేముల లక్ష్మణ్ రావు, డైరెక్టర్లు కొమ్మిడి శేఖర్ రెడ్డి, ఎరుకలి బాలయ్య, గోరేడ్డి భారతమ్మ, కొమ్మిడి జగన్ రెడ్డి, సింగ్ ప్రభాకర్ రెడ్డి, కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, కొమ్మిడి నరసింహారెడ్డి, కనకాల మల్లేష్, మాచర్ల రాములు, లక్కు వల్ల యాదమ్మ, భర్తల లక్ష్మయ్య,, ఇబ్రహీంపట్నం శాఖ మేనేజర్ రాజేష్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి. లక్ష్మయ్య, కంప్యూటర్ ఆపరేటర్ ఎం. రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జేబు దొంగతనం చేస్తూ పట్టుబడిన నిందితుడు



**నారాయణపేట్ల, మార్చి 30 (అక్షర వెలుగు):** మక్తల్ పోలీస్స్టేషన్ పరిధిలోని బస్టాండ్ ఏరియా లో సెల్ ఫోన్లు, పర్సులు దొంగతనం చేస్తూ పట్టుబడిన నాగిళ్ల రవితేజ తండ్రి నాగిళ్ల శ్రీను వయసు 19 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గోకవరం గ్రామం, ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన నిందితుడు జేబు దొంగతనాలకు అలవాటు పడిన ఇతను 05 కేసులో నిందితుడిగా ఉన్నాడు ఇప్పుడు 06 కేసు నమోదు చేయడం జరిగింది అని మక్తల్ ఎస్ఐ రాములు తెలిపారు. నిందితుడు ఇంతకుముందు గుంతకల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో 02 కేసులు, తాడిపత్రి పోలీస్స్టేషన్లో 1 కేసు, చేబ్రోల్ పోలీస్ స్టేషన్లో 1 కేసు, జగ్గంపేట పోలీస్ స్టేషన్లో 1 కేసు, మక్తల్ పోలీస్ స్టేషన్లో 1 కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇతను జల్సాలకు అలవాటుపడి చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ సెల్ఫోన్ దొంగతనాలు, జేబులో పర్సు దొంగతనాలు చేసే అలవాటు ఉంది అని ఈరోజు మక్తల్ బస్ స్టాండ్ లో అనుమానాస్పదంగా తిరుగుతూ దొంగతనానికి పాల్పడుతుంటే మక్తల్ పోలీసులు పట్టుకుని ఎంక్వయిరీ అనంతరం రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ రాములు తెలిపారు.

## ఆలయ అభివృద్ధికి 21,000 విరాళం

గూడా సర్పంచ్ చీర యాదమ్మ



**ఇబ్రహీంపట్నం, మార్చి 30 (అక్షర వెలుగు):** రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మల్ కీజ్ గూడా గ్రామంలో దేవాలయ నిర్మాణంలో భాగంగా నిర్మాణానికి తన వంతు సహాయంగా సర్పంచ్ యాదమ్మ 21 వెయ్యి రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా చీర యాదమ్మ మాట్లాడుతూ, దేవాలయాలు మన మన శాంతి కోసం, మనకు ఆపద వచ్చినప్పుడు, కొలిచే దేవుడు అని కొనియాడారు. దేవాలయాల నిర్మాణానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తన వంతు సహాయంగా ఏమైనా చేస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మరియు గ్రామ పెద్దలు,చీర శేఖర్, చీర శ్రీశైలం, రవి, శ్రీశైలం, గుడి ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హత్య చేయబడిన మహిళ ఆచూకీ తెలియజేస్తే వారికి రివార్డులు,బహుమతులు

జిల్లా ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు

**నారాయణపేట, మార్చి 30(అక్షర వెలుగు):** హత్య చేయబడిన మహిళ ఆచూకీ తెలియచేసి, దర్యాప్తు కి సహకరించిన వారికి 50,000/- రూపాయలు (రివార్డు) బహుమతిగా ప్రకటించిన. జిల్లా ఎస్పీ శ్రీ ఎన్ వెంకటేశ్వర్లు. నారాయణపేట పట్టణ శివారులోని శాసన్ పల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో దారి పక్కన 28.03.2022 నాడు దొరికిన గుర్తుతెలియని మహిళ (మొండెం) మృతదేహం కు సంబంధించి మిగతా శరీర భాగాలు ( తల, కాళ్ళు, చేతులు) ఈరోజు (29.03.2022) నాడు నారాయణపేట పట్టణంలోని యాద్గిరి రోడ్డుమార్గంలోని బ్రిడ్జి కింద మురుగు కాలువ లో, ముళ్లపొదల్లో ఇట్టి శరీర భాగాలను గుర్తించడం జరిగింది. కావున జిల్లా ప్రజలు ఎవరైన ఈ హత్య చేయబడ్డ మహిళ యొక్క ఆచూకీ తెలిపి, దర్యాప్తు కి సహకరించిన వారికి జిల్లా లిఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు 50,000/- రూపాయల (రివార్డు) బహుమతిగా ప్రకటించారు. కావున జిల్లా ప్రజలు ఎవరైనా సరే హత్య చేయబడ్డ మహిళ వివరాలు తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచి వారికి (రివార్డు) 50,000/- బహుమతిగా ఇవ్వడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. సమాచారం తెలిసినవారు కింద తెలిపిన నారాయణపేట పోలీసుల నెంబర్లకు సమాచారం ఇవ్వగలరని మనవి.

డిఎస్పీ నారాయణపేట 9440050220 సిఐ నారాయణపేట 9440900898
ఎస్ఐ నారాయణపేట 9440900899

## మహిళ మృతదేహం లభ్యం



**నారాయణపేట, మార్చి 30 (అక్షర వెలుగు):** నారాయణపేట పట్టణం శాసన్ పల్లి గ్రామానికి వెళ్ళే రోడ్డు పక్కల నిన్న దొరికిన గుర్తు తెలియని మహిళ మృతదేహంకు సంబంధించి మిగతా శరీర భాగాలు (తల, కాళ్ళు, చేతులు) బుధ వారం నారాయణపేట పట్టణంలోని యాద్గిరి రోడ్డు మార్గంలోనీ బ్రిడ్జి క్రింద మురుగుకాలువ, ముళ్లపొదల్లో శరీర భాగాలను గమనించిన ప్రజలు పోలీసులకు సమాచారం అందించారు. జిల్లా ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఎస్పీ వెంట డిఎస్పి మధుసూదన్ రావు సిఐ శ్రీకాంత్ రెడ్డి, ఎస్సై సురేష్ గౌడ్ ఉన్నారు. ఎస్పీ సంఘటన స్థలానికి పరిశీలించి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## వైయస్ఆర్ తెలంగాణ పార్టీని ములుగు జిల్లాలో బలోపేతం చేద్దాం

వైయస్సార్ తెలంగాణ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి

**ములుగు,మార్చి 30 (అక్షర వెలుగు):** ములుగు మండలంలోని పెగడపల్లి గ్రామంలో సర్పంచి ఇంటి ఆవరణం లో జరిగిన సమావేశం లో వైయస్ఆర్ తెలంగాణ పార్టీ బలోపేతంపై పార్టీ విధి



విధానాలు ప్రజలకు తీసుకువెళ్లాలని వైఎస్సార్ సంక్షేమ పాలన మళ్లీ తీసుకురావాలని వైయస్సార్ తెలంగాణ ములుగు జిల్లా అధ్యక్షుడు రామ సహాయం శ్రీనివాసరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ సంక్షేమ సమానత్వం స్వయంసమృద్ధి కోసం పని చేయడం జరుగుతుంది వైఎస్ఆర్ పాలన మళ్లీ రావాలంటే షర్మిల అమ్మ ముఖ్యమంత్రి కావాలని అన్నారు ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందినప్పుడే పేదరికం నుండి బయటకు రాగలరు అని అన్నారు ఈ కార్యక్రమంలో పెగడపల్లి సర్పంచ్ బద్దుల లక్ష్మి అన్న తిరుపతి కొండబోయిన దిలీప్ ఏస్కక బిక్షపతి మొహమ్మద్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు


## ఎంఈఓ కు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వివరించిన ఏఐటీయూసీ నాయకులు



**కొత్తగూడెం, మార్చి 30 (అక్షర వెలుగు):** జిల్లా కేంద్రంలో ఇటీవల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వంట గ్యాస్ ధర మంచి నూనె ధర చిల్లర సామాన్ ధరలు కోడిగుడ్ల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి అయినా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చే మెనూ పెంచకపోగా మధ్యాహ్న భోజన కార్మికుల ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ విషయాన్ని ఏఐటీయూసీ నాయకత్వం మండల విద్యాశాఖ అధికారికి వివరించింది . సుమారు ఆరు నెలలుగా వేతనాలు రాక పెట్టుబడి పెట్టిన బిల్లులు రాక నానా ఇబ్బందులు పడుతూ ఆయనను పిల్లలకి కోడిగుడ్డు రుచికరమైన ఆహారం ఆకు కూరలు వండి వడ్డిస్తున్నారు ఉదాహరణకి కోడి గుడ్డు ధర 6 30 పైసలు వంట గ్యాస్ ధర వెయ్యి 50 రూపాయలు పెరిగాయి గ్యాసు కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని ఏఐటీయూసీ నాయకులు కంచర్ల జమలయ్య గెద్దడ నగేష్ అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకులు విజయలక్ష్మి పద్మ రాణి కౌసల్య ఒకటవ వార్డు కౌన్సిలర్ విజయ్ 11వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ పాల్గొని ఎం ఈ ఓ గారికి సమస్యలు వివరించారు

## పోలీస్ స్టేషన్లలో నమోదు అయిన కేసులల్లో జిల్లాల వారీగా పెండింగ్ లో వున్న కేసులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేర సమీక్ష నిర్వహిణ

మెదక్ జిల్లా ఎస్.పి. రోహిణి ప్రియదర్శిని ఐ.పి.ఎస్.



మెదక్,మార్చి 30 (అక్షర వెలుగు): బుధ వారం తెలంగాణ రాష్ట్ర గౌరవ డి.జి.పి. ఎం.మహేందర్ రెడ్డి ఐ.పి.ఎస్. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్నీ జిల్లాల పోలీస్ ఉన్నత అధికారులతో ఇప్పటివరకు పోలీస్ స్టేషన్లలో నమోదు అయిన కేసులల్లో జిల్లాల వారీగా పెండింగ్ లో వున్న కేసులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేర సమీక్ష నిర్వహించగా మెదక్ జిల్లా ఎస్.పి. రోహిణి ప్రియదర్శిని ఐ.పి.ఎస్. ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీసు శాఖ పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. పెరిగిపోతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నియంత్రణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయాలన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకెళ్లడం ద్వారా తెలంగాణ పోలీసుల గౌరవం మరింత ఇనుమడించేలా పని చేయాలని ఆయన సూచించారు. ఏటువంటి చిన్న నేరాలు జరగకుండా సంబంధిత పోలీస్ స్టేషన్లో పరిధిలో "నిఘా"వ్యవస్థను పటిష్ట పరచడం సీసీటిఎన్ఎస్ ( క్రైం క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్కింగ్ సిస్టం) నందు పోలీస్ స్టేషన్లో ఎఫ్.ఐ.ఆర్/ కేసులు పరిశోధన వివరాలు ఎప్పటికప్పుడు పొందుపరచాలని సూచించారు. ఇప్పటివరకు జరిగిన నేరాలలో త్వరితగతిన" పరిశోధన" పూర్తి చేసి పెండింగ్ నేరాల శాతం తగ్గించాలని సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో "పెట్రోలింగ్ ముమ్మరం చేయడం"బీట్ ల ఏర్పాటు, రాత్రి సమయాలలో వాహనాల తనిఖీ చేసి దొంగతనాల నివారణకు కృషి చేయడం. కోర్టులలో ఉన్న కేసులు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషి చేయుట. పెండింగ్లో ఉన్న ఎన్.బి.డబ్యు ల పై ప్రత్యేకంగా డివిజన్ పరిధిలో టీమ్స్ ఏర్పాటు చేసీ త్వరితగతిన ఎగ్జిక్యూట్ చేయుట గురించి సూచించారు. వర్టికల్ వ్యవస్థల గురించి క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. మట్కా ,గ్యాంబ్లింగ్ ,గంజాయి, మొదలగు చట్ట వ్యతిరేక కార్యకలాపాల పై ప్రత్యేకమైన "నిఘా" ఏర్పాటు గ్రామాలలో పోలీసు కళా బృందాల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించడం. డయల్ 100 ఫిర్యాదుల పట్ల త్వరితగతిన స్పందించాలని అన్నారు. షీ టీమ్స్ ద్వారా మహిళలపై నేరాల నియంత్రణ అవగాహన కార్యక్రమాలు, మహిళలపై జరుగుతున్నా నేరాలపై తీసుకోవాల్సిన చట్టపరమైన చర్యలు, సైబర్ నేరాల నియంత్రణ చట్టపరమైన చర్యలు అనే అంశాలపై పలు సూచనలు ఆదేశాలు ఇవ్వటం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అదనపు యెస్.పి. డా.శ్రీ.బి.బాలాస్వామి ఐ.పి.యెస్ గారు, మెదక్ డి.ఎస్.పి. శ్రీ.సైదులు గారు,తూప్రాన్ డి.ఎస్.పి. శ్రీ.కిరణ్ కుమార్ గారు,యెస్.బి సి.ఐ శ్రీ.నవీన్ బాబు గారు, డి.సి.ఆర్.బి. సి.ఐ. శ్రీ. సునిల్ గారు, జిల్లా సి.ఐ.లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన బాలికపై అత్యాచారం చేసిన దుండగున్ని కఠినంగా శిక్షించాలి

మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ డిమాండ్

**మెదక్,టేక్మాల్ మార్చి 30(అక్షర వెలుగు):** గిరిజన సంక్షేమ సంగం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ డిమాండ్ టేక్మాల్ మండలం ఎల్లంపల్లి గిరిజన తండా కు చెందిన దేవ్ సోత్ శాంతి రాజు దంపతులు బ్రతుకు దేరువు కోసం సంగారెడ్డి పట్టణం రాజాం పేట లో అద్దె ఇంట్లో వుంటూ కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు గత వారం రోజుల కింద ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి యజమాని దగ్గర వాచ్ మెన్ గా పని చేస్తున్నా వెంకటేశ్ అనే వ్యక్తి అభం శుభం తెలియని 7 ఏండ్ల గిరిజన బాలికపై అత్యాచారం చేశాడు ఈ సంఘటన బుధవారం నాడు గిరిజన సంక్షేమ సంగం నాయకులకు వెలుగులోకి రావడంతో బుధవారం నాడు గిరిజన సంక్షేమ సంగం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, విజిలెన్స్ కమిటీ మెంబెర్ రవీందర్ నాయక్, జిల్లా అధ్యక్షులు మాణిక్యం, కల్లు గీత కార్మిక సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ , టేక్మాల్ అధ్యక్షుడు రాజు నాయక్ లు అత్యాచారం చేసిన దుండగున్ని కటినంగా శిక్షించాలని ,బాధిత నిరుపేద గిరిజన కుటుంబానికి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేశారు

## పురోహితులకు ఉగాది ఉత్తమ పురస్కార జ్ఞాపికలు ప్రధానం

**కరీంనగర్, మార్చి 30 (అక్షర వెలుగు):** రాబోవు శుభకృత నామ సంవత్సరం సందర్భంగా ఉగాది ఉత్తమ పుర స్కారాలకు ఎంపికైన కరీంనగర్ ఉమ్మడి జిల్లా లోని పురోహితులకు బు ధవారంనాడు కరీంనగర్ పోలీస్ కమిషనర్ వి స త్యనారా యణ జ్ఞాపి కలను అంద జేశారు క మీ షనరేట్ కేంద్రంలో ఈ కార్యక్రమం జరిగింది. కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన పురోహితులు ప్రశాంత్ శాస్త్రి (వేమునూరు) సంతోష్ శర్మ, వాసు (కనుకుల), శివప్రసాద్ (బావుపేట) వినోద్ శాస్త్రీ (పచ్చు నూరు), సంతోష్ శాస్త్రి (గంగిపల్లి) శశిధర్ (వెదురుగట్ట) లతో పాటుగా మరో ముగ్గురికి జ్ఞాపకాలను



ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వి సత్యనారాయణ మాట్లాడుతూ రాబోవు శుభకృత నామ సంవత్సరంలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆడిషనల్ డిసిపి లు ఎస్ శ్రీనివాస్(ఎల్,ఓ), జి చంద్రమోహన్ (పరిపాలన), రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com